మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

- **మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల**
- **ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటు**

జామా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ ఎంపీ

వనపర్తి టౌన్, మార్చి 26 : మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మసీదుల వద్ద ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పట్టణంలోని హనుమాన్ టెకిడీలో ఉన్న జామా మసీదులో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్ర శేఖర్ రెడ్డి హాజరై ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముందుగా మసీదులో ఉన్న ప్రాచీన శిల ఫలకాన్ని పరిశీలించారు. అన్ని మసీదులు తిరిగి ముస్లిం పెద్దలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని వచ్చే ఉగాది, రంజాన్ పండుగలు హిందు, ముస్లిం సోదరులు అంగరంగ వైభవంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం ఇరువురు నేతలు కలిసి హనుమాన్ టెకి డీలో ఉన్న చిరు వ్యాపారి శ్రీనివాసులు, చంద్రకళ దగ్గరికి వెళ్లి బజ్జీలు, పునుగులు కొను గోలు చేసి కార్యకర్తలకు పంచిపెట్టి అక్కడున్న హమా లీలను కలిసి ముచ్చటించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మత పెద్దలు సర్దార్‌ఖాన్, గులాం ఖాదర్, మునీరుద్దీన్, అఫ్జలుద్దీన్, బాషా, జోహెబ్‌హుస్సేన్, ఖాదర్, స్టార్ రహీం, సయ్యద్, జమీల్, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేశ్‌గౌడ్, నందిమల్ల అశోక్, లక్ష్మీనారాయణ, నాగన్నయాదవ్, బండారుకృష్ణ, తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, పరంజ్యోతి, రమేశ్, అశోక్, గౌస్, హరీఫ్, పాషా బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఆహ్లాదకరంగా ఉండేలా మొక్కలు నాటించాలి

ఎకో పార్కులో వాకింగ్‌ట్రాక్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

- **కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్, మార్చి 26 : జిల్లాలోని ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్‌కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధ రకాల మొక్కలను నాటించాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి ఆదేశించారు. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో అటవీశాఖ పరిధిలోని ఎకో పార్కుని కలెక్టర్ అటవీశా ఖాధికారి కేఏవీఎస్ ప్రసాద్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పార్కులోని 700 మీటర్ల వాకింగ్ ట్రాక్‌ను నడుస్తూ పరిశీలించారు. నిత్యం పార్కుకి ఎంతమంది వస్తున్నారు, చిన్నారులకి, పెద్దలకి ఎంత టికెట్ తీసుకుంటున్నారు అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం పార్కు అభివృద్ధికి సంబంధించి కలెక్టర్ అట వీశా ఖాధికారికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎకో పార్కు పరిధిలో సైక్లింగ్ ట్రాక్ సహా, వాకర్స్‌కి ఆహ్లాదకరంగా ఉండేలా వివిధరకాల మొక్కలను నాటించాలని సూచించారు. నిత్యం పార్కుకి వచ్చే వాకర్స్‌కి ఇబ్బందులు కలుగకుండా ట్రాక్‌ని పరి శుభ్రంగా నిర్వ హించాలన్నారు. పార్కుకు వచ్చే వారి కోసం ఎంట్రెన్స్ వద్ద , ఇంకా పార్కులోని పలు ముఖ్య మైన ప్రదేశాల్లో ఫొటోగ్ర ఫీ అను కూలంగా ఉండేలా అభివృద్ధి చేయాలన్నారు. ఎకో పార్కులోని చిన్న పిల్లలు ఆడుకునే ప్రదేశంలో జంతువుల బొమ్మలు సహా ఇతర అదనపు ఆటసామగ్రి ఏర్పాటు చేయాలని సూచించారు. అటవీశాఖ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

గందరగోళంగా కాంగ్రెస్ కార్యక్రమం

- **మాకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఏఐసీసీ కార్యదర్శి**

సంపత్‌కుమార్‌తో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత వర్గీయుల వాగ్వాదం

సంపత్‌కుమార్‌తో వాగ్వాదానికి దిగిన జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత వర్గీయులు

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి 26 : ఎర్రవల్లి మండల కేంద్రంలోని బీచుపల్లి సాగర్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన జై బాపు జైభీమ్ జైసంవిధాన్ కార్యక్రమం అంతా గందర గోళంగా సాగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక మండలి చైర్‌పర్సన్ వెన్నెల, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరిత ముఖ్యఅతి థులుగా హాజరయ్యారు. సభసా గుతున్న సమయంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరిత వర్గానికి చెందిన గద్వాల కాంగ్రెస్ నాయకులు ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్‌తో వాగ్వాదానికి దిగారు. గద్వాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కృష్ణనా యుడు, రామకృష్ణ మాజీఎమ్మెల్యే సంపత్‌కుమార్‌తో గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో తమకు ఎటువంటి సముచిస్థానం లేదని పార్టీ కోసం కష్టపడుతుంటే నియోజకవర్గంలోని గ్రామాల్లో పనులు చేయాలంటే ఏ విధంగా పనులు చేయాలో అర్థం కావడం లేదన్నారు. ఇంతకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్‌పార్టీలో ఉన్నట్లా లేనట్లా..? అన్ని పనులు బండ్ల వర్గీయులే చేస్తున్నారు.. నామినేటెడ్ పోస్టులు వారికే ఇస్తున్నారు. తమపై దౌర్జన్యం చేస్తూ తమ మీదే కేసులు పెడు తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న రాష్ట్ర సాంస్కృతిక మండలి చైర్‌పర్సన్ వెన్నెల, సంపత్‌కుమార్ కలుగజేసు కొని కోర్టు తీర్పు వచ్చేవరకు నాయకులు, కార్యకర్తలు ఓపికగా ఉండాలని, ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సరిత వర్గీయులు శాంతించారు.

గోదాంకు స్థల పరిశీలన

పాన్‌గల్, మార్చి 26 : మండల కేంద్రంలో సివిల్‌సప్లై గోదాం కోసం బుధవారం సివిల్‌సప్లై మేనేజర్ జగన్మోహన్ స్థానిక తాసీల్దార్ సత్యనారాయణరెడ్డితో కలిసి స్థల పరి శీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తాసీల్దార్ కార్యాలయాల సమీపంలోని అనువైన ప్రభుత్వ స్థలాల్ని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపాల్‌రావు, గోదాం ఇన్‌చార్జ్ నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్
కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ|| 530 Sft. 18–28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

నిబద్ధతతో విధులను నిర్వర్తించాలి

- **ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక నిఘా**
- **శాంతిభద్రతలు, ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి**
- **వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్**

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, మార్చి 26 : శాంతి భద్రతల పరిరక్షణ ప్రతిఒక్క పోలీస్ ప్రధాన లక్ష్యంగా పట్ట ణంలో మరింత ఉత్సాహంగా, నిబద్ధతతో విధులను నిర్వర్తించాలి ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, అన్ని పోలీస్‌స్టేషన్ల ఎస్సైలతో నెలవారీ నేరసమీక్షా సమావేశం నిర్వ హించారు. పెండింగ్‌కేసులు తెలుసు కొని చాలాకాలం నుంచి పెండిం గ్‌లో ఉన్న కేసులను సంబంధిత అధికారులు పూర్తిచేయాలని, పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల సంబంధించిన ఎఫ్‌ఎ షుల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికేట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బెట్టింగ్, లోన్‌యాప్ కార్యకపలాల పై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగాఉంటూ సత్సంబం ధాలను మెరుగుపర చుకోవాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిగా రూపుమాపాలని వాటిని అరికట్టే దిశగా ప్రతిఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలన్నారు. అదేవిధంగా పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వ హిస్తున్న సిబ్బందికి ప్రతిఒక్కరికీ క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధుల్లో ఉన్నప్పుడు యూనిఫా మ్‌ను ధరించి ఉండాలని తెలిపారు. సిబ్బంది ప్రతిఒక్కరూ అవినీతికి దూరంగా ఉంటూ, నిజా యితీగా ప్రజలకు సేవలందించాలన్నారు. డయల్ 100ను విరివిగా వినియో గించుకుంటూ ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నూతన పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉండేవిధంగా చూసుకోవాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్‌స్టేషన్ల పరి ధిలో ఉండే విధంగా చూసు కోవాలని అదేవిధంగా సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరి జ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటును ప్రజలకు వివరించి ప్రతిగ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేవిధంగా చైతన్యపర్చాలన్నారు. ఎస్సైలు, సీఐలు తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్న సమస్యలపై , సైబర్‌క్రైం, చైల్డ్ మ్యారేజ్, మూఢ నమ్మకాలు, డయల్ 100పై అవగాహన కల్పించాలన్నారు. ఇసుకఅక్రమ రవాణా, ప్రభుత్వరాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు.ప్రతి పోలీస్‌స్టేషన్‌లో బ్లూకోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించేవిధంగా కృషి చేయాలన్నారు. సమావేశంలో డీఎస్పీ వెంక టేశ్వరరావు, డీసీఆర్బీ డీఎస్పీ ఉమా మహేశ్వరరావు, సీఐలు కృష్ణ, రాం బాబు, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేశ్, డీసీఆర్బీ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎస్పీ

క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని ఎస్పీ రావులగిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యకళాశాల ఆధ్వర్యంలో జిల్లా పోలీస్‌కార్యాలయం క్రీడామైదానంలో మెడికల్ విద్యార్థులకు నిర్వహించిన వార్షిక క్రీడలకు ముఖ్యఅతిథిగా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై టాస్‌వేసి క్రికెట్ క్రీడలను ప్రారం భించారు. ముందుగాక్రీడల్లో ఉత్సా హంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వా హకులను ఎస్పీ అభినందించారు. క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతిఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

ఇలాంటి క్రీడల్లో గెలుపుఓటము లు సహజమని, మీరు ఈ క్రీడల ద్వారా మీ శారీరక దేహ దారుఢ్యం మెరు గుపడు తుండడంతో పాటు పని ఒత్తిళ్లను అధిగ మించి ఆరోగ్యంగా ఉంటారని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో వైద్య కళా శాల ప్రిన్సిపాల్ కిరణ్మయి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాంగాన్ని ఆవిష్కరించిన మాజీఎంపీ రావుల

నూతన పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీ రావుల

వనపర్తి టౌన్, మార్చి 26 : ఉగాదిపండుగ సందర్భంగా పంచాంగకర్త మనోహరశర్మ రూపొందించిన తెలుగు సంవత్సరాది నూతన శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని గౌరవ మాజీ ఎంపీ, రాష్ట్ర బీఆర్‌ఎస్ నాయకుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. పంచాంగకర్త మనో హరశర్మ, నాగరా జశర్మలను రావుల చంద్రశేఖర్‌రెడ్డి సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ.. మనో హర్‌శర్మ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా ఇటీవల అయ్యప్పస్వామి నూతన అధ్యక్షుడిగా ముత్తుకృష్ణ రావుల సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌నాయకులు గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, తిరుమ్, కృష్ణ, బీచుపల్లి యాదవ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, రమేశ్, ఎండీ గౌస్, డాక్టర్ డ్యానియేలు, ముద్దుసర్, తోటశ్రీను పాల్గొన్నారు.

మాజీ మున్సిపల్ చైర్మన్‌ను పరామర్శ

వనపర్తి టౌన్, మార్చి 26 : ఇటీవల ప్రమాదానికి గురై చికిత్సపొంది విశ్రాంతి తీసుకుంటున్న మాజీమున్సిపల్ చైర్మన్ లక్ష్మయ్యను బుధవారం మాజీఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యవివరాలు అడిగి యోగక్షేమాలు తెలుసు కొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ముస్లిం పెద్దలు సయ్యద్, అఫ్తా హుల్లా, బాబర్, రషీద్ ఇళ్లకు వెళ్లి వారిని సన్మానించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా అధ్య క్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటీ శ్రీదర్, నందిమల్ల ఆశోక్, బండారు కృష్ణ, తిరుమల్, ప్రేమ్‌నా థ్‌రెడ్డి, బీచుపల్లియాదవ్, డానియేలు, రమేశ్, గౌస్, చిట్యాల రాము ఉన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

ఖిల్లాఘణపురం, మార్చి 26 : మండల కేంద్రంలోని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరిం చుకొని బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్‌విందును ఇచ్చారు. మాజీఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ముస్లిం మతపెద్దలకు, ముస్లిం సోదరులకు ఫోన్ ద్వారా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, మాజీసర్పంచు బాలస్వామి, బాలాంజనేయులు గౌడ్, బుచ్చిబాబుగౌడ్, గౌడుగు సత్యం, ఆంజనేయులు గౌడ్, పెద్ద ఆంజ నేయులు గౌడ్, ప్రతాప్, కురువ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

పెబ్బేరు, మార్చి 26 : రంగాపురం వద్ద కృష్ణానది సమీపంలో మంగళవారం గొల్లమణెమ్మ (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందని ఎస్సై హరిప్రసాదరెడ్డి చెప్పారు. ఘటనా స్థలానికి క్లూస్ టీంను రప్పించి దర్యాప్తు చేస్తున్నట్లు తె లిపారు. ఆమె మరో వ్యక్తితో కలిసిఉండగా అస్వస్థతకు మరణించి ఉంటుందని భావిస్తున్నారు. కొత్తకోట సీఐరాంబాబు ఘటనాస్థలాన్ని సందర్శించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గోపాల్ పేట, మార్చి 26 : ఉరేసు కొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని బుద్దారం గ్రామంలో చోటు చేసుకున్నది. ఎస్సై నరేశ్‌కుమార్ కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఏశమోని ఆంజనేయులు(28) రేవల్లికి చెందిన కల్పనతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మూడో కాన్పు కోసం గత 5నెలల క్రితం కల్పన తల్లి గారి ఇంటికి వెళ్లింది. మూడోకాన్పు మగ పిల్లవాడు పుట్టాడు. ఇదిలా ఉండగా, భార్యా భర్తలు తరుచూ గొడవపడేవారు. మంగ ళవారం భర్తపై భార్య కల్పన పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు వీరిని కౌన్సిలింగ్ కోసం వనపర్తి సఖీ కేంద్రానికి పంపించారు. కౌన్సిలింగ్ అనంతరం అతడు బుద్దారం, ఆమె రేవల్లికి వెళ్లారు. తీవ్ర మనస్తాపానికి గురైన ఆంజ నేయులు బుధవారం తెల్లవారు జామున చీరతో ఇంటిపై కప్పునకు ఉరేసు కొని ఆత్మహత్యకు పాలపడ్డాడు. మృతుడితల్లి భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం మృత దేహాన్ని పోస్టుమార్టంకోసం వనపర్తి ప్రభుత్వ దవా ఖానకు పంపించినట్లు ఎస్సై తెలిపాడు.

మొరంట్రాక్టర్లు పట్టివేత

అమరచింత, మార్చి 26 : ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా బరంతి నిపేందుకు బుధవారం పాంరెడ్డిపల్లి శివారులో ఉన్న భూత్పూర్ కెనాల్ పక్కనే ఉన్న మొరంను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా జేసీ బీతో తవ్వి ట్రాక్టర్లలో తరలిస్తుండగా పోలీసులు ట్రాక్టర్లను పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తరలించి గంట తర్వాత విడిచినా ఘటనా మండలంలోచి చోటు చేసుకున్నది. కాగా పట్టణంలోని శ్రీకృష్ణనగర్ కాల నీకి చెందిన రాములు ఇంటి నిర్మాణానికి మొరం తరలిస్తున్నట్టుగా పోలీసులకు సమాచారం తెలిసింది. దీంతో పోలీసులు మొరం ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మరోసారి ప్రభుత్వ అనుమతి లేకుండా తరలిం చవద్దని హెచ్చరించి గంటతరువాత వదిలిపెట్టినట్టుగా తెలిసింది. ఈ విషయంపై అమరచింత ఎస్సై సురేశ్‌ను వివరణ కోరేందుకు ఫోన్ చేయగా తను మీటింగ్ ఉన్నానని తర్వాత మాట్లాడు తానని తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

వనపర్తి టౌన్, మార్చి 26 : ప్రయాణికుల నుంచి సూచనలు, సల హాలను స్వీకరించేందుకు బుధవారం డయల్ యువర్ డీఎం ఉంటుందన్నా డీఎం వేణుగోపాల్ అన్నారు. 7382826289 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు

పది పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

- **గద్వాల ఎస్పీ శ్రీనివాసరావు**

అయిజ, మార్చి 26 : జిల్లాలోని పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో పటిష్ట మైన బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల, ఉత్తనూర్‌లోని జెడ్పీ హెచ్‌ఎస్ పరీక్షా కేంద్రాలను, పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ మొగులయ్యతో కలిసి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని సూచించారు. పరీక్షా కేంద్రాలు ఉండే ప్రాంతాల్లో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను పూర్తిగా మూసివేయాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో పోలీసులతో 144 సెక్షన్ పకడ్బందీగా అ మలు చేస్తున్నట్లు తెలిపారు.

నేరాల అదుపునకు చర్యలు..

నేరాల అదు పుకు పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారు. గ్రామాల్లోని ప్రజలతో నిత్యం మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసు కొచ్చి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో గౌరవంగా మెలుగుతూ బాధ్యతగా విధులు నిర్వ హించాలన్నారు. అంతకుముందు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ టాటాబాబు, ఎస్సై శ్రీనివాసరావు, ట్రైనీ ఎస్సై కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి :ఎస్సై

ధరూరు, మార్చి 26 : పరీక్షలు పూర్త య్యేంత వరకు ఎలాంటి భద్రత లోపం లేకుండా చూసు కోవాలని ఎస్సై కొండ శ్రీహరి అన్నారు. పదో తరగతి పరీక్షల్లో భాగంగా ఆయన బుధవారం ఆయన మండలంలో ఉప్పేరు, ధరూరు, మార్ల బీడు గ్రామాల్లో పది పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరి శీలించారు. పరీక్షలు అంత ప్రశాంతంగా జరుగుతున్నాయా, బందోబస్తును ఎవరైన ఇబ్బందులు కల్గిస్తున్నారా, పరీక్షా కేంద్రాల్లో ఇబ్బందులుంటే గమనించాలన్నారు. సెంటర్‌కు వచ్చే బంధువులను బార్డర్ లైన్ దాటివుంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మిగతా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది



నగదు డబ్బులు అందజేస్తున్న 108 సిబ్బంది

పాన్‌గల్, మార్చి 26 : మండలంలోని దావాజీపల్లిస్టేజీ దగ్గర బుధవారం ఇద్దరు ద్విచక్ర వాహనదారులు ఎదురెదురుగా వచ్చి ఢీ కొనడంతో భాస్కర్‌రెడ్డి, కురు మూర్తిలకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భాస్కర్‌రెడ్డి జిల్లా కేంద్రం నుంచి చిక్కేపల్లికి, కురుమూర్తి పాన్‌గల్‌నుంచి మెట్టుపల్లికి వారివారి సొంతపనులరీత్యా బైక్‌లపై వెళ్తున్నారు. ఈక్రమంలో దావాజీపల్లి స్టేజీ సమీపంలోని రెండు బైక్‌లు ఢీకొనగా భాస్కర్‌రెడ్డి, కురుమూర్తిలకు గాయాలయ్యాయి. విషయాన్ని 108 అంబులెన్స్ వాహన సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే హుటాహుటినా ఘటనా స్థలానికి చేరు కొని గాయపడిన వారిని జిల్లా కేంద్రంలోని ఏరియా దవా ఖానలో చేర్చారు. అంబులెన్స్ సిబ్బంది విజయ్, ఎల్లస్వామి ప్రాథమిక వైద్య చికిత్స చేస్తున్న క్రమంలో కురుమూర్తి దగ్గర ఉన్న రూ.47,500 నగదు డబ్బులను గుర్తించి వారికుటుంబ సభ్యులకు 108 సిబ్బంది అందజేశారు.

మదనాపురాన్ని నిండా ముంచిన జూపల్లి

- **నోరు మెదపని ఎమ్మెల్యే జీఎమ్మార్**
- **రామన్‌పాడు, జూరాలను సందర్శించిన బీఆర్‌ఎస్ నాయకులు**

రామన్‌పాడు షెట్టర్లను పరిశీలిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మదనా పురం, మార్చి 26 : అధికారమదంతో ఇక్కడి ప్రజలు ఎండినా, తన ప్రాంతం పచ్చగా ఉండాలనే దురుద్దేశంతో మంత్రి జూపల్లి కృష్ణారావు భీమా పేస్–2 ద్వారా సాగునీటి తరలిం చుకు పోవడం ఎంతవరకు సమంజసమని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండల బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి రామన్‌పాడు, జూరాల ప్రాజెక్టులను సదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టు నుంచి 400 క్యూసెక్కుల నీరు విడుదల చేశారన్నారు. రామన్‌పాడు ప్రాజెక్టుకు మధ్యలో డిస్ట్రిబ్యూటర్ల ద్వారా 100 క్యూసెక్కుల నీరు వెళ్తున్నాయని తెలిపారు. సరైన మెయిన్‌టెనన్స్ లేక రామన్‌పాడు ఊక చెట్టు వాగు ప్రాజెక్టుకు సంబంధించిన కుడి, ఎడమ కెనాల్ ద్వారా సుమారు వంద క్యూసెక్కుల నీరు వృథా పోతున్నా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కనిపించడం లేదా అని ఎద్దేవా చేశారు. 200క్యూ సెక్కుల నీరు కురు మూర్తి, నెల్విడి, సరళాసాగర్ లిఫ్టులకు నీరందడం కనిపించే పరిస్థితి లేదన్నారు. ప్రాజెక్టు నుంచి వారంలో మూడురో జులు మాత్రమే రామన్ పాడు ప్రాజెక్టుకు నీరు వదులుతున్న కారణంగా రైతులు పంటలు పండించుకునే పరిస్థితి లేదన్నారు. లేనిపక్షంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ప్రభుత్వ కార్యాలయాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, సీనియర్ నాయకులు మాసన్న, బాలకృష్ణ, భర తొడ్డి, శివశంకర్, సుజీత్‌గౌడ్, ప్రవీణ్‌చారి, రాయుడు, నరేష్, మహేందర్, రాంచందర్, మనో జ్‌కుమార్, రవికుమార్ తది తరులు పాల్గొన్నారు.

బస్సులను రెగ్యులర్‌గా నడపాలి

రాజోళి, మార్చి 26 : రాజోళి మండలంలోని పలు గ్రామాలకు బస్సులు సరిగా నడిపిం చటం లేదని, రెగ్యులర్‌గా బస్సులు నడిపించాలని పలువురు బుధవారం గద్వాల డిపో మేనేజర్ సునీతను కలిసి విన్నవించారు. అనంతరం డిపో మేనేజర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో చిన్న రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక సమస్యను నివారించాం

విద్యుత్ ఎస్ఈవో రాజశేఖరం

వనపర్తి, మార్చి 26 : పెబ్బేరు మండలం గుమ్మడంలోని 33కేవీఏ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యను నివారించామని విద్యుత్ శాఖ ఎస్ఈవో రాజశేఖరం తెలిపారు. విద్యుత్ అంతరాయంపై గుమ్మడం రైతుల ఆగ్రహం, అలాగే వనపర్తి మండలం నాచహళ్లి సబ్‌స్టేషన్ ఎదుట నాణ్యా మైన కరెంటు ఇవ్వాలని చేపట్టిన ధర్నాలపై 'నమస్తే తెలంగాణ'లో వార్తలు ప్రచురితమయ్యాయి. వీటిపై ఎస్ఈ స్పందించారు. గుమ్మడం సబ్‌స్టేషన్‌లో సాంకేతిక సమస్య ఏర్పడటం వల్ల తిప్పా యిపల్లి, గుమ్మడం, యాపర్ల గ్రామాలకు అయ్యావారిపల్లి నుంచి 11 కేవీఏ గుమ్మడం ఫీడర్ ద్వారా ప్రత్యామ్నాయంగా విద్యుత్ సరఫరా చేప ట్టామని చెప్పారు. గుమ్మడం సబ్‌స్టేషన్‌లో సమస్య ఉత్పన్నమైనప్పటికీ యథావి ధిగా రైతులకు కరెంటు సర ఫరా చేశామని, అలాగే నాచహళ్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల రైతులకు నాణ్యా మైన విద్యుత్ సర ఫరా చేస్తామని చెప్పారు. అర్ధరాత్రి రైతులకు కరెంటు సమస్య ఉత్పన్న మైనా విద్యుత్ సిబ్బంది స్పందిం చటం జరుగుతుందని, కరెంటు సమస్య వల్ల ఎక్కడా పంటలకు ఇబ్బంది కలిగించకుండా ఉండేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.

ఉపాధిపనులు వేగంగా పూర్తిచేయాలి

గద్వాల రూరల్, మార్చి 26 : ఉపా ధిహామీ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని చెను గోనీపల్లి, గోనుపాడు గ్రామాల్లో ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన కార్యకలాపాలను పరిశీలించి,పనుల పురోగతిపై కీలక సూచనలు అంద జేశారు. అనంతరం గ్రామంలో చేపట్టిన కోళ్లషెడ్, పశువుల షెడ్‌ను పరిశీలించి నేమ్ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. కూలీలకు తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించడంతో పాటు కనీస వసతులు ఏర్పాటు చేయాలన్నారు.

బార్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

అమరచింత, మార్చి 26 : ఆత్మకూర్ బార్ అసోసియేషన్ 2025–26 సంవత్సరానికి నూతన కమిటీని సభ్యులు బుధవారం ఎన్నుకున్నారని అధ్యక్షుడిగా ఎన్నికైన జీకే రాములు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఆశో క్‌రావు, రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ముక్తేశ్వర్, సహాయ కార్యదర్శులుగా జయంతి, అబ్రహం, ట్రెజరర్‌గా రామచందర్, గేమ్ కార్యదర్శిగా రవీందర్‌రెడ్డి, లైబ్రేరీ కార్యదర్శిగా ఆశో క్‌కుమార్ గౌడ్‌తో ఎలక్షన్ మెంబర్లుగా శ్రీనివాస్‌రెడ్డి, శంకర్ లీంగంతో సలహాదారులుగా సీనియర్ న్యాయవాదులు తిప్పారెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, గంగాధర్‌గౌడ్, నారాయణగౌడ్‌ను ఎన్నుకున్నట్టు రాములు తెలిపారు.

అలంపూర్ ఆలయాల హుండీ లెక్కింపు

అలం పుల్, మార్చి 26 : జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయాల హుండీలను బుధవారం లెక్కించారు. దేవాదాయశాఖ సహాయ కమిషనర్ మధనేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. 106 రోజులకు గానూ రూ. 72,95,339 నగదు ఆలయానికి సమ కూరింది. జోగుళాంబ అమ్మవారి హుండీ ద్వారా రూ.60,76,562, స్వామి వారిహుండీ రూ.11,79,888, అన్నదాన సంత్రం హుండీ ద్వారా రూ. 38,889 నగదు సమ కూరినట్లు ఈవో పురేందర్ తెలిపారు. విదేశీ కరెన్సీ యూఎస్ డాలర్లు – 14, మలేషియా రింగెట్ – 7, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఓమన్ రైల్ – 1 వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ధర్మకర్తలు వెంకటేశ్వర్లు, అర్చకులు పాల్గొన్నారు.

సింగవరంలో వైద్య శిబిరం

అలం పుల్, మార్చి 26 : మండలంలోని సింగవరంలో బుధవారం భవిష్య భారత్ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు సుబ్బారెడ్డి, అనూష, గ్రామస్తుడు రంగస్వామి పాల్గొన్నారు.

రాజోళిలో కంటి వైద్య శిబిరం

రాజోళి, మార్చి 26 : మండల కేంద్రంలోని వాసవి కన్యకా పర మేశ్వరి ఆలయంలో చిరు ఫ్యాన్స్ అసో షియన్ మండలాధ్య క్షుడు శివరామయ్య ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. తాసీల్దార్ రామ్మోహన్, మాజీ కోఆప్షన్ మెంబర్ నిసాక్ ప్రారంభించారు. కార్యక్రమంలో చిరు ఫ్యాన్స్ జిల్లా ఉపాధ్యక్షుడు రఘు, శాంతయ్య, సురేశ్, మాధవస్వామి, ఉస్సేన్ పాల్గొన్నారు.

ప్రసవాల సంఖ్యను పెంచాలి

పెబ్బేరు, మార్చి 26 : ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని డీఎం హెచ్‌వో శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి, ప్రసవాల వార్డును పరిశీలించారు. ప్రసవాలకు వచ్చే మహిళలకు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పల్లె దవ ఖాన వైద్యులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

అయిజ, మార్చి 26 : పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని తాసీల్దార్ కార్యాలయం ఆవర ణలో పట్ట ణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు బీజేపీ ఆధ్వర్యంలో ఒక రోజుదీక్ష నిర్వ హించారు. బీఆర్‌ఎస్ హయాంలో అయిజలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఉండేదని, అధికారుల అనాలోచిత కారణంగా కార్యాలయాన్ని ఎత్తివేయడంతో రిజిస్ట్రేషన్ల కోసం గద్వాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. అనంతరం తాసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా అధ్య క్షుడు రామ చంద్రారెడ్డి, నాయకులు శివారెడ్డి పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం చెల్లించాలి

కొత్తకోట, మార్చి 26 : గత నాలుగు రోజుల కిందట కురిసిన వడగండ్ల వర్షాలకు నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు నష్ట పరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం కానాయపల్లిలో నష్టపోయిన రైతులను పరామర్శించి పంట పొలాలను పరిశీలించారు. కొత్త కోట, కానాయపల్లి, సంకిరెడ్డిపల్లి, మణిగిల్ల గ్రామాలలో మొత్తం దాదాపు 800ఎకరాలు నష్టం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు

పాన్‌గల్, మార్చి 26 : ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందిస్తామని డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన పాలకమండలి సభ్యులతో కలిసి మహాజనస భను నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వానాకాలం, యాసంగి సీజన్‌కుగాను కొత్త రైతులకు స్వల్పకాలిక రుణాలు దాదాపు రూ.6కోట్ల57లక్షల887లను 887మంది రైతులకు ఇచ్చామని తెలిపారు. సమా వేశంలో సీఈవో భాస్కర్‌గౌడ్, వైస్ చైర్మన్ బాలయ్య, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.